# అతిథి

"శ్రీవల్లీ... శ్రీవల్లీ..." అని పిలుస్తూ హాల్లోకి వచ్చాడు చైతన్య. అక్కడ చాలామంది ఆడవాళ్లు గలగలా మాట్లాడేసుకుంటూ, నవ్వుతూ సందడిగా ఉన్నారు. ఆ హడావుడిలో చైతన్య గొంతు ఎవరికీ వినిపించలేదు. అందరూ ఆడవారే ఉండటంతో బిడియంగా గుమ్మం దగ్గరే ఆగిపోయి, వారిలో తన భార్య కోసం చూసాడు.

తను కట్టుకున్న చీర, నగలు ప్రదర్శిస్తూ ఆమెరికా కబుర్లు చెబుతూ కూర్చున్న భార్యను చూసేసరికి అతనికి చిర్రెత్తుకొచ్చింది.

"శ్రీవల్లీ" అన్నాడు కొంచెం స్వరం పెంచి.

అంతవరకూ మాటలతో సందడిగా ఉన్న ఆ గది ఒక్కసారిగా నిశ్శబ్దం అయిపోయింది. శ్రీవల్లి గబుక్కున లేచి అతని దగ్గరగా వచ్చింది 'ఏంటండీ' అంది సాగదీస్తూ.

"బాబు లేచి ఇల్లెగిరిపోయేలా ఏడుస్తున్నాడు. వినపడ్డంలా?" అన్నాడు చిరాకుగా.

"అయ్యో! లేదండీ... ఈ హడావుడిలో వినబడలేదు. వింటే రానా?..." అంటూ బెడ్రూంలోకి వెళ్లింది. భార్యను అనుసరించాడు చైతన్య.

వాళ్లటు వెళ్లగానే మళ్లీ గలగలలు మొదలయ్యాయి.

**కె. శ్రీదేవి**

'చూడమ్మా! వీడికి ఆకలేస్తోంది కాబోలు. ఎంత ఊరుకోబెట్టినా ఏడుపాపడంలేదు. నువ్వు ఎత్తుకో నేను వీడికి అన్నం తీసుకు వస్తాను" అంటూ ఐదేళ్ళ మనవడిని కోడలికి అందిస్తూ అంది పద్మావతి.

పద్మావతి, భావనారాయణ దంపతులకి భార్గవి, చైతన్య ఇద్దరు పిల్లలు. చైతన్య అమెరికా నుంచి వచ్చి రెండ్రోజులు అయింది. భార్గవి కూతురు వైశాలి పెళ్ళి కోసం అక్కాబావల బలవంతం మీద భార్యాపిల్లల్ని తీసుకొని ఇండియాకి వచ్చాడు చైతన్య. అతనికి ఇద్దరు పిల్లలు. పెద్దవాడు సాకేత్‌కి పన్నెండేళ్ళు, చిన్నవాడు సంపత్‌కి ఐదేళ్ళు.

వచ్చిన రెండోరోజునుంచే చైతన్యకి తాను ఈ ఇంటికి అతిధే కానీ ఇంట్లో మనిషిని కాదనే గిల్టీఫీలింగ్ కలిగింది. తనని ఎవ్వరూ ఏ పనీ చెయ్యనివ్వటంలేదు. ఎవ్వరితోనైనా మాట్లాడదామంటే ఎవరి పనుల్లో వాళ్ళున్నారు. అదీగాక అతను ఇటీవల కాలంలో ఇక్కడి ఫంక్షన్స్‌కి రాకపోవడం వల్ల చాలామంది బంధువులు ముఖ్యంగా భార్గవి అత్తింటివైపు వారు ఎవ్వరూ తెలీదు. అందుకే అతను జాతరలో తప్పిపోయిన చిన్నపిల్లాడిలా ఒకపక్క కూర్చుని పెళ్ళిసందడి చూస్తున్నాడు. శ్రీవల్లి మాత్రం ఎవరో ఒకర్తో మాట్లాడుతోంది. పిల్లలు మిగిలిన పిల్లలతో ఆడుకుంటున్నారు.

"అన్నయ్యా! ఏంటి ఒక్కడివే ఇక్కడ కూర్చున్నావు?" అంటూ వచ్చాడు రమేష్.

"ఏం లేదు. ఏం తోచక" అంటూ ఇబ్బందిగా నవ్వాడు చైతన్య.

"అక్కడ వైశాలిని పెళ్ళికూతుర్ని చేస్తున్నారు.

అక్క నిన్ను తీసుకురమ్మంది" అంటూ చైతన్య చెయ్యిపట్టుకొని హాలులోకి తీసుకెళ్లాడు రమేష్.

రమేష్ చైతన్య బావగారి మేనమామ కొడుకు. డాక్టర్. చైతన్యతో ఎక్కువ పరిచయం లేకపోయినా కలుపుగోలు మనిషి కావడంతో అన్నయ్యా! వదినా! అంటూ వరుసలు కలిపి మాట్లాడేస్తున్నాడు.

"అమ్మా! మేనమామ పెళ్ళికూతురికి బట్టలు పెట్టాలి. నాయనా! రమేష్, తొందరగా రావాలి" హడావిడి చేస్తున్నారు పంతులుగారు.

వైశాలికి తాము కొన్న పట్టుచీర, నెక్లెస్ సెట్టు పట్టుకొని సిద్ధంగా వున్న చైతన్య, శ్రీవల్లి ముందుకు రాబోయి ఆగిపోయారు. చైతన్య తెల్లబోయి అలాగే నిలుచుండిపోయాడు.

పరిస్థితి గమనించిన భార్గవి చప్పున ముందుకొచ్చి చైతన్య చేయిపట్టుకొని పంతులు గారికి పరిచయం చేసింది.

"వీడు నా తమ్ముడు చైతన్యండీ. ఆ అమ్మా



యి మా మరదలు శ్రీవల్లి. అమెరికాలో ఉంటారు. మీరెప్పుడూ చూడలేదు కదూ" అంది పరిస్థితిని చక్కదిద్దుతున్నట్టుగా.

"నమస్కారమండీ" అన్నారు ఇద్దరూ చేతులు జోడిస్తూ.

"అలాగా! చాలా సంతోషం. రండి బాబూ అమ్మాయికి, అక్కా బావగార్లకి బట్టలు పెట్టండి" అన్నారు పంతులుగారు బట్టలమీద పెట్టడానికి తాంబులాలు అందిస్తూ,

అవి తీసుకొని బట్టలమీద పెట్టి, భార్గవి, భాస్కర్ దంపతులకి అందించబోయారు.

"ఒక్క నిముషం అన్నయ్యా! నువ్వు కొంచెం కుంకుం బొట్టు పెట్టుకొని భుజం మీద కండువా వేసుకొని బట్టలు పెట్టాలి" అన్నాడు రమేష్.

తనే చైతన్యకి బొట్టుపెట్టి, భుజం మీద తువ్వాలు వేసాడు. తనకి ఆమాత్రం తెలీనందుకు చైతన్య సిగ్గుపడ్డాడు.

తర్వాత రమేష్, అతని భార్య సుధ కూడా బట్టలు పెట్టారు.

పెళ్లికూతుర్ని చేసే హడావిడి అయ్యాక భోజనాలు వడ్డించారు. బఫే కాకుండా చక్కగా లేత అరిటాకులు పరచి రకరకాల పిండివంటలతో కొసరికొసరి భోజనాలు వడ్డించారు. మంచినీళ్ళకు కూడా ప్లాస్టిక్ గ్లాసులు కాకుండా స్టీలు గ్లాసులు పెట్టారు. భోజనాల దగ్గర వడ్డించేవారు తగ్గితే రమేష్ ఇద్దరు కుర్రాళ్ళను సాయం తీసుకొచ్చి తను కూడా స్వయంగా వడ్డనలోకి దిగి అందర్నీ వరుసలు పెట్టి పిలుస్తూ చకచకా వడ్డించేస్తున్నాడు.




*12-5-2013* హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో కవితా వికాస వేదిక, మానస ఆర్ట్ థియేటర్స్, లెర్ఫ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సభలో డా॥ ఎం.బి.డి. శ్యామల రచించిన "సజీవ క్షణాల కోసం" కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత శ్రీ కె. శివారెడ్డి. చిత్రంలో శ్రీయుతులు బైస దేవదాసు, బిక్కి కృష్ణ, డా॥ ఎన్. గోపి, మాణిక్యాలరావు, రఘుశ్రీ ఉన్నారు.

రమేష్ కొడుకు ఐదేళ్ళ సందీప్, ఎనిమిదేళ్ళ మానస చైతన్య వాళ్ల పక్కనే కూర్చుని కావలసినవి వేయించుకొని ఒక్క మెతుకు కూడా కింద పడకుండా పొందికగా తినడం చూసిన చైతన్యకు ముచ్చటేసింది. పదేళ్ళు నిండినా ఇంకా తల్లిచేతే అన్నం పెట్టించుకునే సాకేత్ కళ్ళ ముందు మెదిలాడు.

భోజనాలయ్యాక గదిలో ఉన్న భర్త దగ్గరకి తాంబూలంతో వచ్చింది శ్రీవల్లి.

"పిల్లలు ఎక్కడ" అడిగాడు చైతన్య తాంబూలం అందుకొంటూ.

"బయట ఎక్కడో ఆడుకుంటున్నారు. ముందొచ్చిన చెవులకన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్టు మీకన్నా మీ ఇంట్లో అందరికీ ఆ రమేషే ఎక్కువయిపోయాడు. మీ మేనకోడలు కూడా ప్రతిదానికీ అతన్నే పిలుస్తోంది. మీ అక్కా బావా సరేసరి. ఏ పనైనా అతను, అతని భార్యా చెయ్యాలి. ఈ ఇంట్లో మనకేపాటి విలువ వుందో తెలుస్తోంది. పరిస్థితి ఇలా ఉంటుందనుకుంటే ఇంత ఖర్చుపెట్టుకొని ఈ పెళ్ళికి వచ్చేవాళ్ళమే కాదు" అంది శ్రీవల్లి వ్యంగ్యంగా.

"నోటికి వచ్చినట్లు మాట్లాడకు. నిజమే! ముందొచ్చిన చెవులకన్నా వెనకొచ్చిన కొమ్మే వాడి. వాటిని చూసే ఎవ్వరూ వాటిజోలికి వెళ్ళరు. ఎంత విలువైన వస్తువైనా దానికి ఉపయోగముంటేనే దాని విలువ. దాదాపు పదిహేనేళ్ళ బట్టి వాళ్ళ యోగక్షేమాలు, వాళ్ళింట్లో శుభాలు, అశుభాలు అన్నింటికీ అండగా నిలిచింది రమేష్ కుటుంబమే. మనం ఎంత దగ్గర బంధువులమన్నది కాదు, వాళ్ళ అవసరానికి ఎంత అందుబాటులో ఉన్నామనేది ముఖ్యం" అంటూ విసురుగా గదిలోంచి బయటకు వచ్చేసాడు చైతన్య.

"పెదనాన్నా! తాతగారికి గుండెనొప్పిట. నాన్నగారు తొందరగా రమ్మన్నారు" అంటూ పరుగెత్తుకుంటూ వచ్చింది మానస.

గబగబా పెళ్ళికూతురి గదిలోకి పరుగెత్తాడు చైతన్య. గదిలోంచి విన్న శ్రీవల్లి కూడా బయటకొచ్చి అతన్ని అనుసరించింది. అప్పటికే రమేష్ భావనారాయణగారికి ఏదో ఇంజక్షన్ ఇస్తున్నాడు. అందరూ చుట్టూ మూగేసారు. "అందరూ దయచేసి బయటకు పదండి. ఆయనకి కాస్త గాలి ఆడనివ్వండి. ఆయనకేం ఫర్వాలేదు. గ్యాస్ వల్ల ఛాతి దగ్గర కాస్త పట్టేసింది. సాయంత్రానికి తగ్గిపోతుంది" అంటూ పద్మావతిని తప్ప అందర్నీ బయటకి తీసుకొచ్చి తలుపులు వేసేసాడు.

"అక్కా ఏం పర్లేదు! నేనున్నానుగా కంగారు పడకు. సాయంత్రానికి హాయిగా లేచి తిరుగుతారు" అన్నాడు రమేష్ ఆందోళనగా తన వేపే చూస్తున్న అక్కాతమ్ముళ్ల వైపు తిరిగి.

"చాలా థ్యాంక్స్ రమేష్" కళ్ళల్లో నీరు తిరుగుతుండగా చెప్పాడు చైతన్య.

"అదేంటన్నయ్యా మనలో మనకి థ్యాంక్స్ లేంటి?... పదండి... పదండి. అవతల మగపెళ్ళివారు వచ్చేస్తూ ఉంటారు" అంటూ హడావుడి చేసాడు.

తర్వాత వివాహ కార్యక్రమాలన్నీ నిరాటంకంగా, కన్నులపండుగగా జరిగిపోయాయి.

రమేష్ అన్నట్టే భావనారాయణగారు సాయంత్రానికి లేచి తిరిగారు. రమేష్ ఆయనకి వీలుగా ఉండేట్టు సోఫా వేయించాడు. అందులో కూర్చునే ఆయన అందర్నీ పలకరించారు. సర్వాంగ సుందరంగా, సర్వాలంకార భూషితురాలైన వధువుని, అందంగా అలంకరించిన

బుట్టలో కూర్చోపెట్టి రమేష్, చైతన్య పెళ్ళి పీటల మీదకి చేర్చారు.

పెళ్ళి, అప్పగింతలు అన్నీ శాస్త్రప్రకారం జరిగిపోయాయి. వైశాలిని మగపెళ్ళివారు తరువాత కార్యక్రమాల కోసం తీసుకెళ్ళారు. పెళ్ళికూతురితో పాటు తల్లితండ్రులు వెళ్లకూడదు కాబట్టి శ్రీవల్లీ, సుధ వెళ్లారు.

ఆ రోజు సాయంత్రం డాబా మీద కూర్చున్న రమేష్ దగ్గరకొచ్చాడు చైతన్య. "రమేష్ నిన్న నువ్వు నాన్నగారికి సకాలంలో ఇంజక్షన్ చెయ్యబట్టి సరిపోయింది. లేకపోతే చాలా ఇబ్బంది అయిపోయేది" కృతజ్ఞతగా అన్నాడు చైతన్య కుర్చీలో కూర్చుంటూ.

"ఫర్వాలేదు అన్నయ్యా! డాక్టర్‌గా అది నా బాధ్యత" అన్నాడు రమేష్.

"అవునూ! నువ్వు లండన్‌లో ఎమ్.ఎస్. చేసావుగా. మరి అక్కడే జాబ్‌కి ప్రయత్నించక పోయావా" ఇక్కడ ఇలాగే ఉండిపోయావేంటి?"

రమేష్ నవ్వేసాడు.

"నీకో రహస్యం చెప్పనా అన్నయ్యా! నాకు అక్కడ చాలా ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. ఈ విషయం ఇప్పటివరకూ ఎవ్వరికీ చివరికి నా భార్యకు కూడా చెప్పలేదు. ఎందుకో తెలుసా? తెలిస్తే తను కూడా అక్కడికి వెళదామని ఒత్తిడి తెస్తుందనే భయం. దేశభక్తి ఇదీ




*1-7-2013 న మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గానసభలో జరిగిన సభలో డా॥ సంగనభట్ల నరసయ్య రచించిన "సమాంతరరేఖలు", "దివ్యనేత్రాలు", "శ్రీ ధర్మపురి క్షేత్ర చరిత్ర" గ్రంథాలను ఆవిష్కరిస్తున్న పద్మభూషణ్ డా॥ సి. నారాయణరెడ్డి. చిత్రంలో శ్రీయుతులు డా॥ సంగనభట్ల, ఆచార్య ఎన్. గోపి, డా॥ దీక్షితులు, రఘుశ్రీ, డా॥ నాళేశ్వరం శంకరం ఉన్నారు.*

అదీ అని చెప్పను కానీ, నాకు ఇలా ఇక్కడ ఉండటమే నచ్చుతుంది. నా మెంటాలిటీకి అక్కడి వాతావరణంలో ఇమడలేను. శుభమైనా, అశుభమైనా అందరితో కలిసి జరుపుకుంటూ ఉండటమే నాకిష్టం. నా తల్లిదండ్రులకు, తోబుట్టువులకు, స్నేహితులకు... అందరికీ నాకు తోచిన సహాయం చేస్తూ ఉండాలనిపి స్తుంది. ఇదంతా వదులుకొని ఎండమావుల వెంట పరుగెత్తడం నాకు నచ్చదు. నేను ఎలా ఉండాలనుకుంటున్నానో నా పిల్లలని అలాగే పెంచుతాను. తరతరాలకి ఈ అనుబంధాలు అందేటట్టుగా జాగ్రత్తపడతాను. అందుకే ఎంత మంది చెప్పినా నేను విదేశాలు వెళ్లలేదు" అన్నాడు.

"నువ్వు చెప్పేదంతా నిజమే రమేష్! పిల్లలకి ఒంట్లో బాగోకపోయినా పరిస్థితులు ఎలావున్నా అక్కడ మాకు సెలవు దొరకదు. ఇక్కడలా ఏ పక్కవాళ్లింట్లోనో, బంధువుల ఇంట్లోనో ఉంచ డానికి కుదరదు. అప్పుడు మేము పడే నరకం చెప్పలేం. మొన్న ఇక్కడకు వచ్చినరోజు చిన్న వాడికి జ్వరంవస్తే మందు వెయ్యనీయకుండా అమ్మ కషాయం కాచి ఇచ్చింది. మర్నాటికే వాడి జ్వరం తగ్గి చక్కగా లేచి తిరిగాడు. చిన్న ప్పుడు మాకూ అలాగే ఇచ్చేది. ఏ రోగమైనా ఇట్టే తగ్గిపోయేది. కానీ అదే మందు నా పిల్లలకి ఇవ్వాలంటే వాళ్లు మింగగలరా లేదా అని భయం. మనం తిన్నవే అయినా వాళ్లకి పెట్టడా నికి భయం, అరుగుతాయో లేదో అని.

అక్కడ పిల్లలు ఎంత అల్లరి చేసినా కొట్టడం మాట అటుంచు... గట్టిగా తిట్టడానికి కూడా లేదు. వీళ్లుగాని పొరపాట్న స్కూల్లో పిల్లలకి చెప్పారా...? వాళ్లు వాళ్ల తల్లిదండ్రులకి, టీచర్ల కి చెప్పేస్తారు. దాంతో పెద్ద గొడవ. ఇలాగే ఎన్నో సమస్యలు. దూరపు కొండలు నునుపు అన్నట్టు అదొక ఆకర్షణల సుడిగుండం. అక్కడి వాతావరణానికి, సౌకర్యాలకి అలవాటు పడి పోతే ఇక్కడ అడ్జెస్ట్ అవడం కష్టం. నాన్నగారు కూడా పెద్దవారైపోయారు. అక్కడకి రాలేరు. శ్రీవల్లీ వాళ్ల నాన్నగారి పరిస్థితి కూడా బాగో లేదు. తనూ వాళ్లకి ఒక్కర్తే గదా!" ఆవేదనగా అన్నాడు చైతన్య.

"నీకు తెలియదని కాదు, నీకు చెప్పేటంత చనువూ నాకు లేదు. కానీ మనసు చంపుకోలేక ఒక్క విషయం చెప్తున్నాను. నువ్వు కూడా ఇక్కడకు వచ్చేసెయ్ అన్నయ్యా! మా అందరి కోరికా అదే. అక్కడంత కాకపోయినా ఇక్కడ కూడా నీకు మంచి ఉద్యోగమే వస్తుంది. నువ్వు ముందుకి అడుగెయ్యడానికి భయపడుతున్నావు అనిపిస్తోంది. ధైర్యంగా వెయ్యి అన్నయ్యా... మీకు మేమందరం అండగా వున్నాము. ఇక పిల్లలంటావా? కొన్ని రోజులు ఇబ్బంది పడినా తర్వాత వారే అలవాటు పడతారు. తాత, నానమ్మల దక్షతతో చక్కగా పెరుగుతారు" అన్నాడు రమేష్.

"ఇది అనుకున్నంత తేలిక కాదు. నేను కాస్త ఆలోచించుకోవాలి."

"తేలిక కాదు కాని, అసాధ్యం కూడా కాదు. అంతా మనం అనుకోవడంలోనే ఉంది. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా వచ్చేయ డానికి ప్రయత్నించు."

"అలాగే రమేష్! ప్రయత్నిస్తాను" అన్నాడు చైతన్య. "ఇక తన ఇంటికి తాను అతిథి కాదు, యజమాని" అనుకున్నాడు మనసులో.

ఆ నిర్ణయానికి తన హర్షాన్ని తెలుపుతూ చంద్రుడు మబ్బుల చాటు నుండి బయటకి వచ్చి వారిని ఆశీర్వదిస్తున్నట్టుగా తన వెన్నెలను కుమ్మరించాడు. ●